### కుప్పం ఎం పి డి ఓ కార్యాలయంలో ఫిబ్రవరి 13న....

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

### : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 12:(ఫిబ్రవరి 13 న గురువారం కుప్పం ఎం పి డి ఓ కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం. వరకు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమానికి నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు ఈ కార్య క్రమానికి హాజరు కావాలని, నియోజ కవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కా రానికి ఈ కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు





కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 12: పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం,శ్రీకాశీ విశ్వే శ్వర స్వామి ఆలయంలో బుధవారం మాఘమాసం పౌర్ణమి పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో స్వామివారికి ఉదయం అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు .అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆయా ఆలయాల్లో ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న .....

## మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి సతీ సమేతంగా వాల్మీకిపురం పట్టణం శ్రీలక్ష్మి కామేశ్వర స్వామీ దేవస్థానం నందు మాఘ మాసం మాఘ పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీఎల్లమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: పులిచెర్ల మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ చిచిలివారి పల్లి శ్రీఎల్లమ్మ దేవస్థానం నూతన విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవముగా నిర్వహించారు విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మహా గణపతి పూజ వాస్తు పూజ నిర్వహించా రు. బుధవారం విగ్ర ప్రాణప్రతిష్ట నిర్వ హించి గోపూజ మహా కుంభాభిషేకం వేదమంత్రాలతో జరిపారు. అనంతరం కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వ హించి మహా మంగళ హారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు, మల్లేష్ భరద్వాజ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్నారు.భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

### మునేంద్ర కుటుంబానికి.....

## ఆర్థిక సహాయం

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: శ్రీకాళహస్తి పట్టణంలోని రెండవ వార్డు లో కాపురం ఉంటున్న దొడ్ల మునేంద్ర కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి చేతుల మీదగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది . ఈ సహాయంతో పాటు తన కుటుంబంలో ఉన్నటువంటి వారికి ఉద్యోగ అవకాశం తో పాటు తన కుటుంబాన్ని ఆదుకోవడంలో బొజ్జల కుటుంబం ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, మిన్నల రవి, టిడిపి మహిళా సంఘం నాయకులు, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



### చెక్కునత్తం పంచాయతీ రైతు సేవా కేంద్రంలో .....

### రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి,ఆధ్వర్యంలో ..

## రైతుల అవగాహన కార్యక్రమం





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ రైతు సేవా కేంద్రంలో రైతుల అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకాలు, రైతు లకు విశిష్ట గుర్తింపు కార్డు గురించి వివరించి తెలియ చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి పయాజ్ భాష,రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వా హక కార్యదర్శి చెక్కునత్తం మణి,మాజీ సర్పంచ్ దేవేంద్ర,పార్టీ అధ్యక్షులు మునిరత్నం, తిమ్మప్ప, బీరప్ప,వెంకటాచలం,బాలు, రామప్ప, సచివాలయ సిబ్బంది రైతులు తదితరు పాల్గొన్నారు.

## "బడి మానకండి - బాల్యాన్ని పాఠశాలలో గడపండి "







కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 12: "బడి మానకండి- బాల్యాన్ని పాఠశాలలో గడపండి" అనే నినాదంతో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలనలో భాగంగా పీలేరు సహాయ కార్మిక అధికారి ఆనందబాబు , వారి సిబ్బంది రెడ్డి ముని దినేష్ పాల్గొన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు వివిధ ప్రాంత కార్యాలయాల సిబ్బందితో కలిసి వివిధ ప్రాంతంలోని హెూటళ్ళు, వర్క్ షాప్లు, స్కూటర్ మెకానిక్ షాపులు,ఎరువుల దుకాణాలు మరియు పెయింట్ దుకాణాల్లో బాల కార్మికుల గురించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకోరాదని పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ రకాల వ్యాపార సంస్థలు, దుకాణాల యజమానులతో బాలకార్మిక వ్యవస్థ గురించి ప్రత్యేక అవగాహన కల్పించి చదువుకునే వయస్సు కలిగిన పిల్లలను బాలకార్మికలుగా పనిలో చేర్చుకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జి. వి .ఎస్. సంస్థ ఎన్జీవో బాబు,ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు, ఆనంద బాబు,సీ ఆర్ పీ ఆశ్రఫ్ అలి, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సబితా, మురళి, సచివాలయ మహిళా పోలీసులు చరీనా, అంగన్వాడి కార్యకర్తలు శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: అన్నమయ్య జిల్లా పీలేరు యోగ సాధన ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ ప్రశాంతతను పొందడం ద్వారా అనేక రకాల జబ్బులను ఏ విధంగా తగ్గించు కోవచ్చు అనే అంశంపై స్థానిక షీ దివ్య యోగ విద్యాలయం కోటపల్లి రోడ్డులో నూతనంగా ప్రారంభించిన యోగా కేంద్రంలో విజయవాడ నుండి వచ్చిన ప్రముఖ యోగ మరియు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ మాణిక్యేశ్వరరావు అవగాహన కల్పించడం జరిగినది అని షీ సంస్థ నిర్వాహకులు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మరియు సలహాదారులు రాయల సుధాకర్ రాయలు తెలియ జేశారు.గత 40 సంవత్సరములుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక రంగాలలో ప్రముఖులకు యోగ ద్వారా మానసిక ప్రశాంతతను చేకూరుస్తూ జబ్బులను తగ్గిస్తూ యోగా,ఆయుర్వేద రంగంలో సేవలు అందిస్తున్న డాక్టర్ మాణిక్యేశ్వరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో ఒత్తిడిని అన్ని వయసుల వారు ఎదుర్కొంటున్నారని ప్రతినిత్యం యోగలోని ప్రాణాయామ ధ్యానాలను సాధన చేయడం ద్వారా వీటిని అధిగమించి ప్రశాంతమైన జీవితాన్ని గడపగలరని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మమత లక్ష్మి శ్రీనివాస్ గుప్తా హాస్పిటల్ నుండి పాల్గొని అనేక రకాల జబ్బులకు మందులను వాడుతూ యోగసాధన కూడా చేయడం వలన జబ్బులనుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉందని ముఖ్యంగా మహిళలకు సంబంధించిన అనేక రకాల జబ్బులకు యోగ ఒక వరం అని తాము కూడా నిత్యం సాధన చేస్తు న్నట్లు తెలియజేశారు. అశ్విని హాస్పిటల్స్ నుంచి డాక్టర్ అశ్విని సర్వైకల్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కల్పిస్తూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవడం ద్వారా మహిళలకు గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్ను రాకుండా నివారించవచ్చునని తెలియజేశారు. ఎం.జె.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఇంచార్జ్ మాధవిలత పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు యోగా ద్వారా వారి ప్రవర్తనలో మార్పులు కలిగి విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశం కలదు అని తెలిపారు.సాధన స్కూల్ కరస్పాండెంట్ వినుత మాట్లాడు తూ పాఠశాల స్థాయి నుంచి యోగాను విద్యార్థులకు అలవాటు చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారమవుతామని తెలియజేశారు. విజయ వాడ నుండి డాక్టర్ మాణి క్యేశ్వర రావు విచ్చేసి యోగ పై చక్కటి వివరణ ఇచ్చి నందుకు వారిని ఆహ్వానించి ఇక్కడ యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నటు వంటి షీ సంస్థ వారిని డాక్టర్స్ అసోసియేషన్ తర పున ఘనంగా సన్మానించడాం జరిగినది. ఈ కార్యక్రమంలో యోగసాధకులు ఆకులభాస్కర్ మదన పల్లి నుండి కిరణ్ కుమారి భువనేశ్వరి తిరుపతి నుండి మరియు వివిధ రంగాల యోగ ఔత్సాహకులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.

### లోకాయుక్త ఫిర్యాదు పై ....


## ఆర్డీవో విచారణ.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: వీ.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భూములు ఇచ్చి ఉన్నటువంటి కొద్దిపాటి భూములు పోగొట్టుకున్న బాధితులు లోకా యుక్త లో ఇచ్చిన ఫిర్యాదు పై ,పలమనేర్ ఆర్ డి ఓ అధికారిని భవాని విచారణ నిర్వహించారు. బుధవారం వీకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు రెవెన్యూ అధికారులతో చేరుకున్న ఆర్డీవో బాధితులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. 20 ఏళ్ల క్రితం ఏ ఎక్సాల్ పట్టా ఇచ్చిన భూములను జూనియర్ కళాశాల కోసం తీసుకున్నారని, అయితే తిరిగి బాధితులకు ఎలాంటి భూమి గానీ ఇంటి స్థలాలు గాని ఇవ్వకపోవడంతో తము లోకాయుక్త ను ఆశ్రయించాల్సి వచ్చిందని బాధితులు వివరించారు. సమీపంలోని మరో స్థలాన్ని చూపిన గత పాలకులు వాటిని వారి అనుచరులకు కేటాయించి తమకు అన్యాయం చేశారని ఆమె ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కావున మా దళిత కుటుంబం పై దయ తలసి మాకు ఇంటి పట్టాలు మంజూరు చేసి వ్యవసాయానికి అనుగుణంగా భూమిని కూడా ఇప్పిం చాలని...., దీనిపై వారి వద్ద ఉన్న పూర్తి ఆధారాలను ఆర్డిఓకు సమర్పించి తమకు న్యాయం చేయాలని కోరారు. విచారణలో ఆర్ డి ఓ వి కోట మండల తాసిల్దార్ పార్వతి, గ్రామపంచాయతీ వి ఆర్ ఓ, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తాగునీటి కొరకు పంచాయతీ నిధులతో.....

## బోరు వేయిస్తున్న స్థానిక సర్పంచ్



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం టికెఎం పురం పంచాయతీ టికెఎం పురం గ్రామంలో తాగు నీటి కొరకు పంచాయతీ నిధులతో బోరు వేయిస్తున్న స్థానిక సర్పంచ్ లక్ష్మి ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

### బిగ్ టీవీ ఆధ్వర్యంలో .....

## ఉచిత మెగావైద్య శిబిరం





వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: వీకోట లోని బాలల ఉన్నత పాఠశాల లో 2025 ఫిబ్రవరి 13వ తేదీన బిగ్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో, కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల... వైద్యుల... సహకారంతో మండలంలోని యావన్మంది ప్రజలకు ఉచిత వైద్యం బాలుర పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి ప్రారంభమగును. కావున ఈ సదవకాశాన్ని వీకోట మండల పుర ప్రజలు తప్పకుండా సద్వినియోగ పరచుకొని,తమ ఆరోగ్య విషయాలను తెలుసుకొని ఉచితంగా మందులు, మాత్రలు తీసుకోవచ్చని బిగ్ టీవీ నిర్వాహకులు పత్రిక ప్రకటన ముఖంగా తెలియజేసినారు.

### కన్నుల పండుగగా.....

## రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి రథోత్సవం

## పోటెత్తిన భక్తజనం..





వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 12: వీ.కోటలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు స్వామివారిని రథోత్సవం పై కొలువు తీర్చి పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఉదయాన్నే స్వామివారిని మేల్కొల్పు సేవ నుండి పలు రకాల అభిషేకాలతో పాటు విశేషాలంకరణ చేపట్టారు. అనంతరం స్వర్గీయ పీఎం రామ్మూర్తి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను కొలువు తీర్చారు. వేద పండితుల మంత్రోచ్చారణ, మహిళలు యువకులు, బాలబాలికలు, కోలాటాలు, పండరి భజనలు మరియు మంగళ వాయిద్యాల మధ్య ఉత్సవమూర్తులకు మంగళహారతులు ఇచ్చి రథాన్ని లాగే ప్రక్రియను ప్రారంభించారు. ఈ వేడుకను తిలకించేందుకు మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయం నుంచి వేణుగోపాలస్వామి గుడి వీధి మీదుగా పట్టణ పురవీధుల్లో రథాన్ని లాగేందుకు యువకులు ఉత్సాహం చూపించారు. ఆలయ ధర్మకర్త సీతారామయ్య ,పిఎంఆర్ కుటుంబ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు. పట్టణంలో రథోత్సవం జరుగు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీకోట పట్టణ వలయాధికారి సీఐ సోమశేఖర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా భక్తులు ఉత్సవమూర్తులకు మంగళహారతులిచ్చి మొక్కలు తీర్చుకున్నారు.




## మీ పిల్లలను మంచిగా పెంచాలనుకుంటే..
# ఇలాంటి ఇడియట్స్ ను దూరం పెట్టండి
### : రేణు దేశాయ్ సంచలన పోస్ట్
## సోషల్ మీడియాతో గాడి తప్పుతున్న యువత

'ఇండియా గాట్ లేటెంట్' అనే షోలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు రణవీర్ అలహాబాదియా, సమయ్ రైనా, అపూర్వ ముఖిజ చాలా చెత్తగా మాట్లాడిన విషయం తెలిసిందే. ముఖ్యంగా రణవీర్ మాట్లాడిన మాటలు అయితే సభ్య సమాజం సిగ్గు పడేలా ఉన్నాయి. షోలో భాగంగా ఓ మహిళా కంటెస్టెంట్ ను అతడు అడగకూడని ప్రశ్న వేశారు. "మీ పేరెంట్స్ శృంగారం చేయడం జీవితాంతం చూస్తావా? లేక ఒకసారి నువ్వే సెక్స్ లో పాల్గొని దాన్ని శాశ్వతంగా ఆపేస్తావా? అని అడగడం జరిగింది. దీంతో అతని ప్రశ్న విన్న షోలోని మిగతా వారు షాక్ అయ్యారు. ఈ షో తాలూకు వీడియో నెట్టింట వైరల్ కావడంతో అలాంటి సిగ్గుమాలిన మాటలు మాట్లాడినందుకు రణవీర్ పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. దాంతో తన తప్పు తెలుసుకున్న అతడు తర్వాత క్షమాపణ చెబుతూ ఒక వీడియో విడుదల చేశాడు. అయినప్పటికీ ఈ వివాదం ఇంకా సద్దుమణగ లేదు. ఇంకా అందరూ రణవీర్ మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా మొత్తం ఏకిపారేస్తోంది. దీనిపై తాజాగా రేణు దేశాయ్ కూడా స్పందించారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రణవీర్ పై ఆమె మండిపడ్డారు. "మీ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలి, జాగ్రత్తగా పెంచాలి అనుకుంటే... ఇలాంటి ఇడియట్స్‌కి దూరంగా ఉండాలి.. వారిని అన్ ఫాలో చేయాలి. యంగ్ జనరేషన్ అంతా కూడా ఎంతో బాధ్యతగా ఉండాలి. ఫ్రీడం ఆఫ్ స్పీచ్ అనే కేటగిరీ కింద వల్గారిటీ అనేది ఈ యూత్ యాక్సెప్ట్ చేస్తోంది" అంటూ రేణు దేశాయ్ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ఇప్పుడీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్లు రేణు దేశాయ్ చెప్పింది వందకు వందశాతం కరెక్ట్ అంటూ కామెంట్ చేస్తున్నారు.

## సంజయ్ దత్ కు రూ. 72 కోట్ల ఆస్తి
# రాసిచ్చి చనిపోయిన మహిళా వీరాభిమాని




సినీ హీరోలకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే. అభిమాన హీరోల కోసం కొట్టుకోవడం కూడా చూస్తుంటాం. తమ హీరోల సినిమాలు విడుదలైతే ఫ్లెక్సీలు కట్టడం, పాలాభిషేకాలు చేయడం కూడా సాధారణ విషయమే కానీ, తాను అభిమానించే హీరోకు ఏకంగా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రాసివ్వడం ఎప్పుడైనా విన్నామా...? కానీ, ఇది జరిగింది. విషయం తెలిసిన ఆ హీరో చలించిపోయారు. వివరాల్లోకి వెళితే... ముంబైకి చెందిన నిషా పాటిల్ కు బాలీవుడ్ హీరో సంజయ్ దత్ అంటే విపరీతమైన అభిమానం. తొలి నుంచి కూడా ఆయనను అభిమానిస్తోంది. ఆయన ప్రతి సినిమాను లెక్కలేనన్ని సార్లు చూసింది. ఇటీవలే ఆమె కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు కాగా... ఆమె పేరిట దాదాపు రూ. 72 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. తనకు చివరి రోజులు దగ్గర పడుతున్నాయనే విషయాన్ని గ్రహించిన నిషా పాటిల్... 2018లోనే తన ఆస్తి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బు సంజయ్ దత్ కు చెందేలా వీలునామా రాయించింది. ఆమె చనిపోయిన తర్వాత ఆమె వీలునామా దస్తావేజులు సంజయ్ దత్ ఇంటికి వచ్చాయి. విషయం తెలిసిన సంజయ్ దత్ షాక్ కు గురయ్యారు. పరిచయం లేని వ్యక్తి ఆస్తి రాసివ్వడం చూసి చలించిపోయారు. అయితే ఆ ఆస్తిని సంజయ్ దత్ తీసుకోలేదు. ఆ ఆస్తి తిరిగి ఆమె కుటుంబానికి చెందేలా చూడాలని తన లీగల్ టీమ్ కు సూచించారు. ఇంత గొప్ప అభిమానిని కలవలేకపోవడం బాధగా ఉందని చెప్పారు. కనీసం ఆమె కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని అన్నారు.

## అమెజాన్ ప్రైమ్ లో .. ఐదు భాషల్లో ఐశ్వర్య రాజేశ్ క్రైమ్ థ్రిల్లర్!

### తమిళంలో రూపొందిన 'సుడల్ '- 2022లో విశేషమైన ఆదరణ పొందిన సిరీస్
### ఈ నెల 28వ తేదీ నుంచి సీజన్ 2 స్ట్రీమింగ్ - క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే కథ



తెలుగు .. తమిళ భాషల్లో ఐశ్వర్య రాజేశ్ కి ఒక రేంజ్ లో క్రేజ్ ఉంది. నాయిక ప్రధానమైన సినిమాలతోనే కాదు, వెబ్ సిరీస్ లతోను ఆమె బిజీగా ఉంది. అలాంటి ఐశ్వర్య రాజేశ్ నుంచి ప్రేక్షకులను పలకరించడానికి ఇప్పుడు మరో వెబ్ సిరీస్ రెడీ అవుతోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో నిర్మితమైన ఆ సిరీస్ పేరే 'సుడల్ 2'. సీజన్ -1 విషయానికి వస్తే, 2022లో జూన్ 17వ తేదీన స్ట్రీమింగ్ అయింది. ఈ సీజన్ కి అనూహ్యమైన రెస్పాన్స్ వచ్చింది. అప్పటి నుంచి సీజన్ 2 కోసం ఆడియన్స్ వెయిట్ చేస్తూనే ఉన్నారు. అలా ఇప్పుడు సీజన్ 2 ట్రాకులోకి వస్తోంది. ఈ నెల 28వ తేదీ నుంచి ఐదు భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఐశ్వర్య రాజేశ్ .. కాథీర్ .. గౌరీ కిషన్ .. మంజిమా మోహన్ .. పార్తీబన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సిరీస్ కి పుష్కర్ - గాయత్రి క్రియేటర్స్ గా వ్యవహరించారు. సర్జున్ - బ్రహ్మ దర్శకత్వం వహించారు. ఫస్టు సీజన్ విషయానికి వస్తే .. " ఒక సిమెంటు ఫ్యాక్టరీలో వర్కర్స్ యూనియన్ ప్రెసిండెంటుగా షణ్ముగం ఉంటాడు. ఆయన కూతురు నీల .. పోలీస్ ఆఫీసర్ రెజీనా తమ్ముడు 'అతిశయం' ప్రేమించుకుంటారు. ఈ విషయాన్ని గురించి ఊళ్లోవాళ్లు గుసగుసలాడుకుంటూ ఉన్న సమయంలోనే, వాళ్లిద్దరి శవాలు చెరువులో తేలతాయి. వాళ్లది ఆత్మహత్య కాదు హత్య అని నీల అక్కయ్య నందిని

# సర్జరీ చేయించుకోవడానికి రెడీ అయ్యాను: రష్మి

సినీ నటిగా, బుల్లితెర యాంకర్ గా రష్మీకి ఎంతో ఫాలోయింగ్ ఉంది. యాంకరింగ్ తో పాటు గ్లామర్ షో చేస్తూ కుర్రకారుని రష్మి ఉర్రూతలూగించింది. సోషల్ మీడియాలో కూడా రష్మి ఎంతో యాక్టివ్ ఉంటూ, తన ఫొటోలను షేర్ చేయడంతోపాటు, పలు అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడిస్తూ ఉంటుంది. ముఖ్యంగా జంతువులపై చిన్న దాడి జరిగినా ఆమె విరుచుకుపడిపోతుంటుంది. తాజాగా హాస్పిటల్ బెడ్ పై ఉన్న ఫొటోలను రష్మి షేర్ చేసింది. తన భుజానికి సర్జరీ చేయించుకోవడానికి రెడీ అయ్యానని రష్మి తెలిపింది. భుజం సమస్య కారణంగా తనకు ఇష్టమైన డ్యాన్స్ చేయలేకపోతున్నానని చెప్పింది. సర్జరీ తర్వాత అంతా సెట్ అవుతుందని, మళ్లీ తాను డ్యాన్స్ చేయగలుగుతానని తెలిపింది. రష్మి పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆమె త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036